


**నిరుద్యోగుల పక్షాన మల్లన్న నిలబడతాడు..**


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 26 మే, 2024 | పేజీలు : 5


# వాతావరణ పరిరక్షణ కోసం కృషి

ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి




# కమ్యూనిస్టు పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నను గెలిపించండి



ఎంఎల్‌ఎ బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ :** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ ప్రైవేట్ ఉద్యోగుల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో మల్లన్న ఒంటరిగా పోటీ చేసి ఒక లక్ష అరవై వేల పై చిలుకు ఓట్లు సంపాదించి బిఆర్‌ఎస్ అభ్యర్థిని గడగడలాడించాడని, మళ్ళీ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిదని ఉద్యోగ ఉపాధ్యాయ, విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పట్టువదలని విక్రమార్కుడు తీన్మార్ మల్లన్నకు ఓటేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ పట్టభద్రులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యూనుస్, వెంకటేష్, రాంసింగ్, రుక్మారెడ్డి, పాపానాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల పోలింగ్ ఏర్పాట్లపై సమీక్ష

ఎన్నికల అధికారి హరి చందంన




# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా ప్రోత్సహించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా ప్రోత్సహించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. శనివారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్, గర్భిణీస్త్రీల విభాగ అధిపతి, స్త్రీ వైద్య నిపుణులు, ప్రజా ఆరోగ్య ప్రోగ్రామ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణి స్త్రీలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవించేలా చూడాలని అధికారులు, సిబ్బందిని సూచించారు. నిపుణులైన వైద్యులచే సేవలు అందిస్తామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అవసరమైన వారికి ఆపరేషన్ చేసి కాన్పులు చేస్తామన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే అనవసరంగా ఆపరేషన్లు, సెక్షన్ డెలవరీలు చేస్తే రానున్న రోజుల్లో ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. మొదటి కాన్పు సిజేరియన్ చేస్తే రెండవ కాన్పు కూడా సిజేరియన్ చేయాల్సి వస్తుందని, అందుకు గర్భిణీస్త్రీలు ఓపికతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరి సాధారణ కాన్పులు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేరితే ప్రసవం కోసం ఎదురు చూడాల్సి వస్తుందని గర్భిణిస్త్రీలకు మాయమాటలు చెప్పేవారి మాటలు నమ్మవద్దని కోరారు. గర్భిణిస్త్రీలను మోసం చేయాలని చూస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు మధ్యవర్తులను నియమించుకోని గర్భిణిస్త్రీలను తరలిస్తున్నట్లు ఆధారలు లభిస్తే గుర్తింపు రద్దు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ అనునయి, గర్భిణీస్త్రీల వైద్య విభాగ అధిపతి ప్రొపెసర్ ఆది సుజాత, మాత శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జయ శ్యాంసుందర్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పిండం వెంకటరమణ, డిప్యూటి డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మల్లన్నకు భారీ మెజారిటీ ఇస్తాం

శాసన సభ్యులు మందుల సామేల్



# కల్తీ విత్తనాలపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/చింతపల్లి :** కల్తీ పత్తి విత్తనాలను కొను గోలు చేసి రైతులు మోసపోవద్దని మండల ఏఈఓలు కోరారు. మండల పరిధిలోని వింజమూరు రెవెన్యూ గ్రామ పంచాయతీలోని నరసింహాపురం గ్రామంలో మధు, మదనాపురం గ్రామంలో బాలాజీ నాయక్, నెల్వపల్లి గ్రామంలో మౌనిక, నసర్లపల్లి గ్రామంలో నర సింహ, కుర్మపల్లి గ్రామంలో మాధురి ఏఈఓలు శని వారం కల్తీ విత్తనాలపై ఆయా గ్రామాల రైతులకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓలు మాట్లా డుతూ నకిలీ పత్తి విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్యాకెట్‌లలో ఉన్న పత్తి విత్తనాలను లైసెన్స్ పొందిన డీలర్స్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ప్యాకెట్లలో లేని విత్తనాలను, గడువు దాటిన విత్తనాలను కొనుగోలు చేయొద్దన్నారు. కొను



గోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు, రసీదు లను తీసుకోవాలని వారు సూచించారు. పత్తి విత్తనాల ప్యాకెట్లను పంటకాలం ముగిసేవరకు భద్రపరుచుకో వాలన్నారు. పత్తి పంటలో పాటించవలసిన యాజ మాన్య పద్ధతులు, ఎరువుల వాడకం, కలుపు మందుల వినియోగం గురించి వివరించారు. ఎవరయిన కల్తీ విత్తనాలను విక్రయిస్తే సమాచారం ఇవ్వాలని వారు కోరారు. ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## 18 వాహనాలపై కేసు నమోదు




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** నెంబర్ ప్లేట్లు లేని 18వాహనాలపైన శనివారం మండల కేంద్రంలో ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి స్పెషల్ డ్రైవ్ నిర్వ హించి కేసులు నమోదు చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే వారితో పాటు తల్లితండ్రులకు కూడా మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు అవుతా రని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరు ద్ధంగా ఎవరైన వాహనాలు నడిపితే వారిపై ఎంవి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రతి వాహనాలనికి నెంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవా లని వాహనాల యజమానులకు సూచించారు. హెల్మెట్‌లు, సీట్ బెల్ట్‌లు ధరించి వాహనాలు నడి పితే ప్రమాదాల నుండి ప్రాణాలు కాపాడుకోవ చ్చని అన్నారు.

## ఎంపిపి ఎన్నికలో బిఆర్ఎస్ విఫలం



**ప్రజాపక్షం/చండూరు :** ఎంపిపికి కావలసిన స్పష్టమైన సంపూర్ణమైన మెజార్టీ ఉన్న ఎంపిపిని ఎన్నుకోక పోవడం బిఆర్ఎస్ పార్టీ చేతగాని తనా నికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ కస్తాల ఎంపిటిసి నాతాల వనజ విమర్శించారు. శనివారం ఆమే చండూరులో విలేకులతో మాట్లాడుతూ మొదటి రోజు శుక్రవారం ఐదుగురు ఎంపిటిసిలు హాజరు కావడంతో కోరం లేక వాయిదా వేశారని, మరు సటి రోజు శనివారం ఏ ఒక్క ఎంపిటిసి కూడా ఎంపిపి ఎన్నికకు హాజరుకాకపోవడం ఏమిటో అర్థంకాని విషయం అని అన్నారు. ఎంపిపి ఎన్ని కకు బిఆర్ఎస్‌కు 7 ఎంపిటిసిలు ఉన్న వ్యక్తి గత విబేధాలుతో ఎంపిపి ఎన్నికకు సహకరించుకోక పోవడం పట్ల బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ప్రశ్నార్థ కంగా మారిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తూర్పుకపెట్టుకుపోవడం ఖాయం అని అన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే

**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో శనివారం ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటి , రెండు ,నాలుగు , ఐదు అంగన్వాడి కేంద్రాలలో పిల్లల పెరుగుదల, పర్యవేక్షణకు సంబంధించి జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే ఐదు ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల పోషకాహార స్థితి తెలుసుకోవడం కోసం పిల్లల ఎత్తు ,బరువు , ఛాతి చుట్టుకొలతలను తీసే ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగ న్వాడి కేంద్రాలలోని పిల్లల పోషకాహార స్థితిని పిల్లల



వయసుల వారిగా తల్లులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్ గౌసియా బేగం, అంగన్వాడీ టీచర్లు శారదా దేవి, సుధా ,రాజేశ్వరి, ప్రియాంక తది తరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

**ప్రజాపక్షం/చండూరు :** వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా గొంతుక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చండూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ పట్టభద్రులను కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. వంద రోజుల పాలనలో ముప్పై వేల ఉద్యో గాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. నిరుద్యోగులు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని నిరోద్యోగు లను కోరారు. పట్టభద్రుల నిరుద్యోగులను గత 10సం వత్సరాలుగా మోసం చేసిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. తీన్మార్ మల్లన్న ఉద్యోగ కల్పనలో ప్రజాగొంతుక గళమెత్తి నిరుద్యోగు లకు , ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉంటారని అన్నారు. ఈ నెల 27న జరుగు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారటీతో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని అనంత చంద్రశేఖర్‌గౌడ్ నిరుద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

## ముస్లింలను ఒబిసి సర్టిఫికెట్ల జారీ.. అన్యాయం

**ప్రజాపక్షం/చండూరు :** పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ముస్లింలను ఓ బీసీ లకు సంబంధించిన రిజర్వేషన్‌లలో అక్ర మంగా జోడించి వారికి ఓబీసీ సర్టిఫికె ట్లను జారీ చేయడం తీవ్రమైన అన్యాయం అని బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ నాయ కుడు ఆలే భాస్కర్ అన్నారు.కలకత్తా



హైకోర్టు 2010 నుండి బెంగాల్ ప్రభుత్వం ముస్లింలకు జారీ చేసిన ఓబీసీ సర్టిఫికెట్ల రద్దు తీర్పు స్వాగతించద గిన విషయం అని అన్నారు. దీనిపై పశ్చిన బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ సుప్రీంకోర్టుకు వెళ్లా అనడం సిగ్గుచేటన్నారు. శనివారం ఆయన చండూ రులో బిజెపి నాయకులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా అధికార ప్రతి నిధి నకిరెకంటి లింగస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్, మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, బోడ ఆంజనేయులు, మాదగోని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో రెండు ఇండ్లలో అక్రమంగా నిల్వ ఉంచి 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని స్వాదీనం చేసు కొని కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ ఆర్ఐ సురేందర్‌సింగ్ తెలిపారు. గ్రామానికి చెందిన బొల్లెద్దు పాపయ్య, నారాయణలు గత కొంతకాలంగా రేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని విశ్వ సనీయ సమాచారం మేరకు శుక్రవారం రాత్రి రూరల్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించడంతో వారి



వారి ఇండ్లలో నిల్వ చేసిన 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇరువు రిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు శాపంగా ఇంటర్ బోర్డు

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు విద్యా ర్థులు ప్రశ్నలకు సరైన సమాధానం రాసిన తక్కువ మార్కులు వేయడం సిగ్గుచేటన్నారు. ఇంటర్ పేపర్ మూల్యాంకన సీనియర్ అధ్యాపకులచే చేపిస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావన్నారు. మిడిమిడి జ్ఞానం కలిగిన వారిని ట్యూటర్లను, జూనియర్ లెక్చర ర్లతో పేపర్ మూల్యాంకన చేయడం వల్ల ఇదంతా జరుగుతుంద న్నారు. ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థుల జీవితాలతో చెలగాటమా డటంతో మార్కులను తక్కువ వచ్చాయని ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆ ర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శని వారం పట్టణంలోని చైతన్యనగర్‌లో మహిళలను, గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను రాష్ట్ర మైనార్టీ కార్పో రేషన్ మాజీ ఛైర్మన్ మహ్మద్ ఇంతియాజ్‌అలీ, బీఆర్ఎస్ నియోజ కవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థలు కలిసి ఓట్లను అభ్య ర్థించారు. కార్యక్రమంలో నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, ఇలియాస్‌ఖాన్, తిరుమలగిరి స్వర్ణలతవజ్రం, గుడిసె దుర్గా ప్రసాద్, పల్లపు రామస్వామి, అంజన్‌రాజు, షోయబ్, శ్రీనివాస్ యాదవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలం లోని కొత్తగూడెం గ్రామంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ ఛైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మట్టపల్లి సైదులుయాదవ్, ప్రసాద్, అమరావతి సైదులు, మద్దెల శ్రీలతవిక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఫాసిజంపై సెమినార్



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఈనెల 27న కామ్రేడ్ శేషు సంస్మ రణ సభ సందర్భంగా పెరుగుతున్న ఫాసిజం ప్రమాదం అనే అంశంపై స్థానిక యుటీఎఫ్ భవన్‌లో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని శేషు మిత్ర మండలి సభ్యులు తెలిపారు. ఈ సంద ర్భంగా శనివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద కరపత్రం ఆవి ష్కరించి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న ఫాసిజం ప్రమాదకరంగా మారిందని ఈ అంశంపై సమగ్ర విశ్లేషణ అందిం చడానికి వీక్షణ సంపాదకులు ఎన్.వేణుగోపాల్ ముఖ్య వక్తగా హాజరవుతారని అన్నారు. ప్రజా సంఘాలు, విద్యావంతులు, మేధా వులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్ర మంలో మాజం హుస్సేన్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, భిక్షమయ్య, డాక్టర్ రాజు, హరికృష్ణ, నారాయ ణరెడ్డి, గులాం అహ్మద్, నాయుడు, సుదర్శన్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ లెజెండ్రీ అవార్డుకు సోము ఎంపిక

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ హైదరా బాద్ ఎనిమిదో వార్షికోత్సవం పురస్కరించుకొని తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి విశ్వకర్మ లెజెండ్రీ అవార్డ్స్ ను 2024 గాను తెలంగాణ నార్కట్‌పల్లికి చెందిన శ్రీ వీరబ్రహ్మేం ద్రస్వామి దేవాలయ వ్యవస్థాపకులు సోమయ్యకు ఈ నెల 26వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు లెజెండ్రీ అవార్డ్స్ ను పద్మశ్రీ పురస్కార గ్రహీత వేలు ఆనందాచారి చేతుల మీదుగా పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు ప్రధానం చేస్తు న్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాథుల పుష్పగిరి తెలి పారు. ఈ సందర్భంగా పెందోట సోము మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సమాజ శ్రేయస్సుకు తమవంతు బాధ్యతగా నిర్వహి స్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ విశ్వకర్మ లెజెండ్ అవార్డ్స్ ఇవ్వడం పట్ల యాజమాన్యానికి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

# గుండ్లకుంట చెరువులో చేపలు మృతి

ప్రజాపక్షం/చివ్వెంల : చేపల కాంట్రాక్టర్ అనాలోచిత నిర్ణయంతో బ్లీచింగ్ పౌండర్‌ను అధికంగా వాడడంతో కుడకుడ గుండ్లకుంట చెరువులో చేపలు మృతి చెందినట్లు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొన్నెబోయిన వెంకన్న అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాల పాటు చెరువును లీజుకు తీసుకున్న కాంట్రాక్టర్ షెక్ ఖలీల్, జహీర్‌లు చెరువులో చేపలు పడుతున్నారని చెప్పారు. వారి




లీజు మరో 15రోజులతో ముగియనుండడంతో కాంట్రాక్టర్ శుక్రవారం రాత్రి చేపలు పట్టుకున్నట్లు తెలిపారు. చెరువులో నీరు ఉండడంతో చేపలను పైకి లేపేందుకు బ్లీచింగ్ పౌడర్ మోదాతుకు మించి చల్లడంతో చెవులోని సుమారు 10లక్షల విలువైన చేపలు మృతి చెందినట్లు తెలిపారు. దీంతో మత్స్య కార్మికులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు దిక్కుతోచని పరిస్థిలో ఉన్నామని, చేప పిల్లలు చనిపోయాయని మాకు నష్టపరిహారం కావాలని కోరితే దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్ల్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కొన్నేబోయిన పున్నయ్య, కార్యదర్శి ఈదయ్య, కార్మికులు శ్రీను, నాగరాజు, ఉప్పలయ్య, సత్యనారాయణ, భారతమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రులను విస్మరించిన బిజెపి, బిఆర్ఎస్‌లు

ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్ : పదేళ్ళ బిజెపి, బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు, పట్టభద్రులను పట్టించుకోకుండ విస్మరించాయని జన సమితి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ చంద్రకాంత్ అన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరుతూ న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మా పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిందని, నేడు కూడా తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రులను గత పాలకులు పట్టించుకోలేదన్నారు. ఏలాంటి పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు లీగల్ సెల్ జిల్లా కోకన్వీనర్ వీరేష్ నాయక్, ఇట్టమళ్ళ శ్రీనివాస్, సతీష్, గోపి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను గెలిపించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు సమస్యలపై చట్టసభల్లో ప్రశ్నించే వారికి పట్టం కట్టాలన్నారు. విద్యావంతులు, మేధావులు, యువతి, యువకులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి మతోన్మాద బిజెపిని ఓడించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, ఏకలక్ష్మి, నరసింహారావు, వెంకన్న, వెంకట్ రెడ్డి, రవి, శేఖర్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## అబ్బాస్‌కు ఎమ్మెల్యే పరామర్శ



ప్రజాపక్షం/తిరుమలగిరి : ప్రమాదవశాత్తు గాయాపాలై విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మామిడాల మాజీ ఎంపిటిసి దుప్పల్లి అబ్బాస్‌ను శనివారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆయన నివాసంలో పరామర్శించారు. అనంతరం ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, ధరావత్ జుమ్మిలాల్ నాయక్, అంబేద్కర్, కందుకూరి లక్ష్మయ్య, వీరయ్య, యాదగిరి, రాములు నాయక్, వీరు నాయక్, విజయ్, సురేష్, వంశీ తదితరులు ఉన్నారు.

## రైతులకు ఆధునిక యంత్రాలను అందించాలి

ప్రజాపక్షం/డిండి : రైతులకు ఉపయోగకరమైన ఆధునిక యంత్రాలు అందించాలని దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం డిండి పట్టణంలో మాజీ సర్పంచ్ బలుముల తిరుపతయ్య మన అగ్రిటెక్ బ్రాంచ్‌ను రవీంద్రకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కొమ్ము ప్రమీల భర్త అనారోగ్యానికి గురికావడంతో ఇంటి కెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవరం సునిత, మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు గిరిమోని శ్రీను, పున్న లింగమయ్య, చంద్రయ్య, రవీందర్, సురేష్, రషీద్, ఫీర్ మహ్మద్, బాసీత్, కరుణాకర్, మైనోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ పాలనపై ప్రజలు విశ్వాసం చూపుతున్నారు

ప్రజాపక్షం/నందికొండ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచి బిజెపి పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, పట్టభద్రుల ఎంఎల్‌సి ఇంచార్జ్ కళ్యాణ్ నాయక్ పిలుపునిచ్చారు. ఆయన బిజెపి శ్రేణులతో కలిసి టౌన్ అధ్యక్షులు గణేష్ తంగరాజు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరేంద్ర మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఇది మోదీ సుపరిపాలనకు నిదర్శనమని ప్రధాని మోదీ దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా పెంచారని ఆయన అన్నారు. అదేవిధంగా మోదీ పాలనపై ప్రజలు ఎంతో విశ్వాసం చూపుతున్నారన్నారు. అందుకే ఎక్కడకు వెళ్లినా బిజెపికి అనూహ్య ఆదరణ వస్తోందన్నారు.తెలంగాణలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి 12 స్థానాలను కైవసం చేసుకోబోతుందని దానితో బిజెపిలో చేరేందుకు అన్ని వర్గాల వారు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ కు ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం లేదని అలా ఓటు వృథా కాకుండా ఎంఎల్‌సి పట్టభద్రుల ఎన్నికల్లో కమలం గుర్తుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్షులు గణేష్ రంగరాజు , జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము రామదాసు, ఓబిసి జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు కంచర్ల రామారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రబోయిన రాజు, బిజెపి మహిళా అధ్యక్షురాలు వామనగిరి జయమ్మ, మండల ఎస్‌సి మోక్ష ఉపాధ్యక్షురాలు కిన్నెర రమణమ్మ, భూత్ అధ్యక్షులు శుభ తంగరాజు పాల్గొన్నారు.



## గురువు కుటుంబానికి బాసటగా పూర్వ విద్యార్థులు



ప్రజాపక్షం/సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజాబహదూర్ వెంకట్ రామిరెడ్డి పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేసిన ఎల్క శేఖర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం చివ్వెంల మండల కేంద్రంలో జరిగిన సంతాప సభలో ఆ పాఠశాలల్లో 199596లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ. 1.38లక్షలు గురువు శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ రవి, కౌన్సిలర్ జహీర్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, అలువాల నందకిషోర్, ఎండి షరీఫ్, రహీమ్, సంతోష్, అశోక్ రెడ్డి, విజయలక్ష్మి, కవిత, దీప, రవి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఫహీమ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అనుబంధ సంఘాలు మల్లన్న గెలుపుకై కృషిచేయాలని

ప్రజాపక్షం/చందంపేట : ఈనెల 27న జరిగే ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు చందంపేట మండల పట్టభద్రులు అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఎంపిపి నున్సావత పార్వతి కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, సిపిఐ, సిపిఎం ప్రజా సంఘాలు తీన్మార్ మల్లన్న గెలుపుకై కృషిచేయాలని కోరారు. పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్నకు వేసి గెలిపించాలని కోరారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారుడికి నగదు అందజేత

ప్రజాపక్షం / మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణానికి చెందిన వి.శశాంక్ ఈనెల 15 నుంచి 18 వరకు గోవాలో జరిగిన అండర్ 15 బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో ఆల్ ఇండియా విజేతగా నిలిచారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రూ.50వేలను శశాంక్‌కు ప్రొఫెషనల్ కెరియర్‌లో ముందుకు వెళ్లడానికి క్లియో స్పోర్ట్స్ ద్వారా అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/చండూరు : రైతులకు కల్తీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి ఎం. రేవతి అన్నారు. శనివారం మండలంలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లను ,బిల్లులు పరిశీలించారు. రైతులకు విత్తన ప్యాకెట్లను ఎంఆర్‌పి ధరలకు మాత్రమే విక్రయించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తామని దుకాణాదారులను హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొన్న బిల్లులు, విత్తన ప్యాకెట్లు పంట కాలం పూర్తిఅయ్యే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నిఖిల్ కుమార్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.





## పట్టభద్రులకు ఆత్మబంధువు మల్లన్న



ప్రజాపక్షం/నాంపల్లి : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరియు మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని గ్రామాల్లో ఉన్న పట్టభద్రుల ఇంటింటికి వెళ్ళి ఓటును అభ్యర్థించిన టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక, పట్టభద్రులకు ఆత్మ బంధువు తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొన్‌రెడ్డి వెంకటయ్య, నాంపల్లి మండల ఓబిసి అధ్యక్షులు బట్టు శ్రీను, సినియర్ నాయకులు రాములు, గ్రామ అధ్యక్షులు శ్రీశైలం, చంద్రయ్య, రవి, శ్రీను, చిన్నకొంల్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ బాలునాయక్ పరామర్శ



ప్రజాపక్షం/చందంపేట : నల్గొండ జిల్లా చందంపేట మండలం పొల్యానాయక్ తండాకు చెందిన రమావత్ దేవ్లీబాయ్ దశదిన కర్మ కార్యక్రమానికి శనివారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిర వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు జర్పుల బద్యానాయక్, ఎంపిపి పార్వతి, జెడ్పిటిసి బుజ్జి, వెంకటయ్య, సర్వయ్య, ఎంపిపి బిక్కు, పిఎసిఎస్ శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, ఎంపిటిసి మల్లయ్య, అనంతగిరి, సాధిక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల పట్టభద్రులు తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



ప్రజాపక్షం/పాలకవీడు : ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను అన్నివర్గాల పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మీసాల ఉపేందర్ విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని నాగిరెడ్డిగూడెం, బెట్టెగూడెంలలో పట్టభద్రులు ఎలా ఓటు వేయాలో మొబైల్ వీడియో ద్వారా ఆయన పట్టభద్రులకు అవగాహన కల్పించారు. బిజెపి ప్రభుత్వం గత మేనిఫెస్టోలో సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పి స్తామని మాట ఇచ్చి నెరవేర్చలేదన్నారు.ప్రజాప్రతినిధుల వేతనానికి ఆదాయ పన్ను లేదు కానీ పెన్షనర్లకు ఇచ్చే జీవనభృతిపై ఆదాయపు పన్ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విధిస్తుందన్నారు.రాజ్యాంగాన్ని రద్దు చేసే ఆలోచన బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. రూ.16లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ వ్యక్తులకు రుణమాఫీ చేసింది కానీ సామాన్యుడికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు.రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను,ఉపాధ్యాయులను పట్టించుకోలేదన్నారు. 317 జీవో ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేసిందని, వివిధ పోటీ పరీక్షలను పెట్టి పేపర్ లీక్ లను చేయించి రద్దు చేసి నిరుద్యోగుల జీవి తాలతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటం ఆడిందన్నారు.ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పట్టభద్రులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్గిరెడ్డి సైదిరెడ్డి, మండ సైదులు, రాములు, శ్రీను, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు



ప్రజాపక్షం/కోదాడ : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ రాము అన్నారు. శనివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో మండల వ్యవసాయ అధికారులతో కలసి విత్తనాలు విక్రయించే డీలర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధల ప్రకారం ఐఎస్ఐ మార్కు ఉన్న విత్తనాలనే విక్రయించాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌లను నిర్వహించాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాల అమ్మకాలను జరిపి రైతులను మోసగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏవో రజని, సీడ్ డీలర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాపక్షం/అనంతగిరి : మండలంలోని శాంతినగర్ 33/11 కెవి సబ్‌స్టేషన్‌కు వచ్చే 33 కెవి సిరిపురం లైన్‌కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికివేత, మరమ్మత్తుల కారణంగా శాంతినగర్, లక్కవరం, బొజ్జగూడెంతండాలో ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ కీర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

## తీన్మార్ మల్లన్న గెలుపుకై విస్తృత ప్రచారం

ప్రజాపక్షం/అనంతగిరి : ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలుపుకై శనివారం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలో మల్లన్నకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంఎల్‌సి ఉప ఎన్నికల ప్రచారం

ప్రజపక్షం/ఆత్మకూర్(యం) : నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎడ్డు వెంకన్న, ఎలగందుల శ్రీను, కొండపల్లి ముత్యాలు తవిటి వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి మురళి, ఎలగందుల మహేష్, చిత్తల అనిల్, గుండేగాని కిరణ్, తొండల అనిల్, లోడి మహేష్, ధిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలుపు ఖాయం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : గత బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం మండలంలోని వంకమామిడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ కృష్ణ, సర్పంచ్ బొడిగే శంకరయ్య, ఉపసర్పంచ్ జింకల జంగయ్య, యువ నాయకులు మచ్చ శ్రీనివాస్, మచ్చ నరసింహ్మ, దుర్గయ్య పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల ధాటికి కొట్టుకుపోయిన ఇళ్ళ రేకులు



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : గాలి దుమారం ఈదురుగాలులకు గాలుల ధాటికి ఇళ్ళరేకులు గాల్లో కొట్టుకుపోయి బీభత్సం సృష్టించిన ఘటన ధర్మారెడ్డి పల్లిలో చోటు చేసుకుంది. యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం, ధర్మారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి వడిగా బలమైన వేగంతో ఈదురు గాలులు వీయడంతో 2 రేకుల ఇండ్లు పూర్తిగా, 15 రేకుల ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కొన్ని కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దారు శ్రీకాంత్ రెడ్డి మండల రెవెన్యూ అధికారి గుత్తా వెంకట్ రెడ్డితో కలిసి శనివారం దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాల వివరాలను సేకరించి ప్రాథమికంగా జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. ఇంటి పైకప్పులు పూర్తిగా ధ్వంసమైన పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ళకుటుంబాలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.పూర్తి వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని చెప్పారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే పనిలో పడ్డారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందాం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ప్రజల ప్రశ్నించే గొంతుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో సమిష్టిగా గెలిపించాలని కాంగ్రెస్ మండల పట్టణ కార్యవర్గం కోరారు. పోచంపల్లి మండలంలో నేడు జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్ రెడ్డి జగన్ రెడ్డి, కాసుల అంజయ్య, చింతల శ్రీశైలంలు మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి,కళ్లెం రాఘవరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మక్తాల రమేష్ గౌడ్, ఓబిసి కోఆర్డినేటర్ ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు మండల వెంకటేష్, ఎలక రాజు వెంకటయ్య, మాజీ సర్పంచ్ చిన్న లచ్చి లింగస్వామి ,కంటే లింగస్వామి, తోట బాబు, బందెల ఆనంద్, సుర్వి వెంకటేశం, రవి ,గణేష్, వంగేటి జంగారెడ్డి హాజరయ్యారు.

## జాతీయ సమైక్యత క్యాంపులో ఆలేరు ఎన్సిసి విద్యార్థుల ప్రతిభ




ప్రజాపక్షం/ఆలేరు : ఈనెల 14వ తేదీ నుండి 12 రోజులపాటు హైదరాబాద్ మేడ్చల్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ జాతీయ క్యాంపులో పాల్గొని సర్టిఫికెట్లు పొందిన ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్‌లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్సీసీలో శారీరక దృఢత్వం కోసమే కాక మానసిక వికాసానికి తోడ్పడే విధంగా శిబిరాలు ఉండడం విద్యార్థులకు భావి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ జాతీయ క్యాంపు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ద్వారా విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను కలుసుకొని, వారి వారి సంస్కృతులు తెలుసుకోవడం తద్వారా జాతీయ సమైక్యతకు తోడ్పడతారని అన్నారు. ఈ జాతీయ క్యాంపులో సర్టిఫికెట్లు పొందడం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమని అవి సాధించడం వల్ల భవిష్యత్తు చదువుకు తోడ్పడతాయని అన్నారు. సర్టిఫికెట్లు పొందిన మంతపురి జయశ్రీ, కోనపురం వైష్ణవి, కొరటూరు వైష్ణవిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

పందిరి నాగిరెడ్డి

ప్రజాపక్షం/మునగాల : ఈనెల 27న జరగనున్న ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పందిరి నాగిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు లు గ్రాడ్యుయేట్లకు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పతన మొదలైందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఎదుగుతుందని అన్నారు. దేశంలో ఇండియా కూటమి రాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చిలంచర్ల ప్రభాకర్, సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, చందా చంద్రయ్య, దేవరం వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఏనుగుల నాగేశ్వరరావు, మానవహక్కుల సంఘ రాష్ట్ర నాయకులు నరాల రుక్మారావు, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు బొల్లు రాంబాబు, బాలెబోయిన ఉపేందర్‌గౌడ్, బోనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని గెలిపించాలి



ప్రజాపక్షం/ఆలేరు : వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించాలని ఆలేరు నియోజకవర్గం సెక్రటరీ జనరల్ బండ జాంగిర్ అన్నారు శనివారం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విద్యావంతుల దగ్గరికి వెళ్లి ఓటు అభ్యర్థించి శాసనమండలిలో ప్రశ్నించే తత్వానికి ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వసుపరి ఐలయ్య నాయకులు రమేష్ ప్రవీణ్ లక్ష్మారెడ్డి కృష్ణ భాను చందర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన చింత వెంకటయ్య భార్య చింత కల్పన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో శనివారం 1990/91 ఎస్ఎస్సి బ్యాచ్ సహకారంతో రూ.15000 వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్కు బిక్షం రెడ్డి, కే.నరేందర్, టి.శ్రీనివాస్, దొడ్డి రమేష్, డి. సోమయ్య, కె.వెంకన్న ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




ప్రజాపక్షం/అనంతగిరి : మండలంలోని శాంతినగర్ గ్రామశివారులో గల పాలేరు వాగు నుండి నేలకొండపల్లి మండలం రాజారాంపేట గ్రామానికి చెందిన బండ్ల చరణ్‌కుమార్ అను అతను ఎటువంటి అనుమతి లేకుండా తన యొక్క ట్రాక్టర్ టిఎస్ 04 యూఈ 2052 గల దానిలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ శనివారం విలేకర్లకు తెలిపారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత తెచ్చి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి పిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాళ్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారాన్ని ముగించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్.వి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ప్రజల సమస్యలపై ప్రశ్నించిన ధైర్య సాహసుడైన తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక చేరారు. ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం ప్రాంత పట్టబదులందరూ మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని కోరారు. వ్యక్తిగతంగా మరియు టీవీ ఛానల్ ద్వారా ప్రజల పక్షాన నిరుద్యోగుల పక్షాన ఉద్యోగుల పక్షాన వ్యక్తి ప్రజా సమస్యలు తీర్చిన తీన్మార్ మల్లన్న గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి వేతనం చెల్లించకుండా సగం జీతాలు మాత్రమే ఇచ్చి ఇబ్బందులు పెడుతున్న సమయంలో వారి పూర్తి జీతాల కోసం ప్రతిక్షణం ప్రశ్నించిన వ్యక్తి మల్లన్న ఈ విధంగా అనేక సమస్యలపై ప్రశ్నించే గొంతుకై ముందుకు వస్తున్నాడని తెలిపారు. పట్టబదులందరూ ఆలోచించి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం మీ బంధువు బంధువులు మిత్రులు అయినటువంటి పట్టబ



దులను కలుసుకొని ఇట్టి విషయాలు చర్చించి 27వ తారీకు తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు బర్రె నరేష్, వినోద్, శ్రీనివాస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల్లో రాకేష్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/మునగాల :** ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త కటికం సత్తయ్యగౌడ్ మాట్లాడుతూ చట్టసభల్లో ఉన్నతమైన వ్యక్తులు మేధావులు, ఉన్నతంగా చదువుతున్న, సంస్కారవంతమైన వ్యక్తులను చట్టసభల్లో పంపి వాటి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పౌర సమాజం మీద ఉన్నదన్నారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి ఓటువేసి సమాజానికి,నిరుద్యోగుల తరపున మాట్లాడే వ్యక్తులను శాసనమండలికి పంపించాలన్నారు.ఏనుగుల రాకేష్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు.ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్,పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ,గ్రామశాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణయ్య,మండల అధికార ప్రతినిధి ఎల్‌పి రామయ్య,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి,దొంగరి శ్రీనివాసరావు,నల్లపాటి నాగేశ్వరరావు, చీకటి శ్రీను, వసంతకుమార్, వెంకన్న పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి మల్లన్నకు సిపిఎం మద్దతు

**ప్రజాపక్షం/రామన్నపేట :** నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్యలు తెలిపారు. స్థానిక సీపీఎం మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశ వ్యాప్త ఇండియా కూటమిలో భాగంగా సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఎం, కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నకు మద్దతు ఇస్తుందని, పట్టభద్రులు మల్లన్నకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఫాసిస్ట్ విధానాలను అవలంభించే బీజేపీని నిలువరించేందుకు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను మాయమాటలతో




మోసం చేసిందన్నారు. విద్యావంతులు ఓటు వేసే ముందు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజల కోసం పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న



**ప్రజాపక్షం/ రామన్నపేట :** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. శనివారం స్థానిక జేపీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 27న జరిగే ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం గురించి అవగాహన ఉన్న వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూ తన యావదాస్తిని ప్రభుత్వానికి అప్పజెప్పిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. తీన్మార్ మల్లన్న ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, ఆయనపై బురదజల్లే ప్రయత్నాలు చేయవద్దని ఇరత పార్టీలకు హితవు పలికారు. కార్యక్రమంలో నాయకులు గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పున్నా జగన్మోహన్, బత్తుల కృష్ణగౌడ్, జెల్లా వెంకటేశం, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృధ్వీరాజ్, మేడి రవిచంద్ర, ఎండి.జమీరొద్దీన్, ఎండి.అక్రమ్, సాల్వేరు లింగం, మీర్జా అస్లాంబేగ్, సీపీఐ నాయకుడు బాలగోని మల్లయ్య పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ మన గ్రోమోర్ విత్తనాల మరియు ఎరువుల దుకాణాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా విత్తన విజిలెన్స్ బృందం సభ్యులు గౌస్ రాంబాబు ఆలేరు మండల వ్యవసాయ అధికారిని దీప్తి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాల స్టాక్ రిజిస్టర్లు విత్తన ప్యాకెట్ల పై గల వివరాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలను తప్పకుండా ఎమ్మార్పీ ధర మేరకే అమ్మలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరి చుసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరూ చూసుకోవాలన్నారు. కొరువులు చేశాక బిల్లు రసీదు తప్పకుండా తీసుకోవాలి ఈ తనిఖీ లో ఏఈఓ శివకుమార్ ఎరువుల దుకాణాల నిర్వాహకులు రాజేశ్వర్, సురేష్, ఆంజనేయులు, తిరుపతి, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడుకి సన్మానం



**ప్రజాపక్షం/ఆలేరు :** రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ శనివారం ఆలేరు నియోజకవర్గం కేంద్రానికి వచ్చిన సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహేందర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దూసరి మురళి, మీడియా కన్వీనర్ సాగర్, గుండ్లగూడ మాజీ సర్పంచ్ దూసరి విజయ ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు భీమగాని నర్సింహులు, వెంకటేష్, ప్రభు, మల్లేష్, వెంకటేష్, సంపత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమెందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీ నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, డొంకెన రాజు గౌడ్, కందుకూరి వేణు, ఆకుల భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** నేడు జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రం తో ముగిసింది పోలింగ్ కోసం అధికారులు ఏర్పాటు పూర్తి చేశారు మండలంలోని 1954 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు ఉప ఎన్నికల కోసం బీబీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల రిటర్నింగ్ అధికారి ఎం శ్రీధర్ తెలిపారు ఉదయం 8 గంటల నుంచి నాలుగు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు.

## ఎంఎల్ఏ బీర్ల దంపతుల పెళ్ళిరోజు వేడుక



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతుల పెళ్లి రోజు వేడుకన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్,మోహన్ బాబు,మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారామ్ నాయక్,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డోంకేనా వెంకటేష్,జిల్లా కిషన్ సెల్ ఉప అధ్యక్షులు ఏడ్ల చంద్ర శేఖర్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్,ఎస్టీ సెల్ పట్టు నాయక్,ఎస్సీ సెల్ రఘు,మైనారిటీ సెల్ అసద్ బ్లీ,టౌన్ అధ్యక్షులు మైపాల్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిలు బానోత్ వినోద్ నాయక్,పసుల సత్తయ్య,మండల యూత్ అధ్యక్షులు బాలు యాదవ్, మండల నాయకులు సోమల వెంకటేష్,సురేందర్ నాయక్,వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షులు నారం రెడ్డి,శ్రీను హన్మంతు,శ్రీను,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్,కనకరాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి అశోక్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి అశోక్ సార్ సీరియల్ నెంబర్ 18పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బహుజన సమాజ్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని లింగస్వామి అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల మీద అనునిత్యం పోరాటం చేసిన నిరుద్యోగ పక్షపాతి అశోక్ సారు పోటీలో ఉన్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో పనుల పరిశీలన



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని కూరెళ్ళ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపీడీవో నిరంజన్ వలి శనివారం పరిశీలించారు. ఆయన వెంట అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భాషబోయిన భారతమ్మ, గ్రామ కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు 11వ వార్డులో పట్టభద్రుల ఓటర్లను మున్సిపల్ చైర్మన్ వస్పర శంకరయ్య కలుసుకుంటూ టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జల్లి నరసింహులు, జింకల భరత్, సిద్ధులు, మహముదు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.